మోసగాండ్ర కథలు

౫

పండిత పురాణం సూర్యనారాయణ తీర్థులు గారు

దు—శ్రీమతీ ఖండపణాంబగారూ! మీ సలంగరివంతును పూర్తి అయినది. ఇంక మీరు విన్నదిగాని, కన్నదిగాని, అనుభవించినదిగాని యేదయినను వింతసంగతి ఉన్నపక్షమున సెలవీయవలయును. మీరు పెద్దలును, మాకు మాన్యలును అగుటచే మిమ్మును చెప్పమని కోరుట సాహసమే. అయినను మొదటను మనము నిర్ణయించుకొని యున్నాముగనుక సెట్టులయినను మీ చేతనుహుడఁ జెప్పింపక తప్పకున్నది. కావున మాసాహసమును మన్నించి మంచి వింత యేదేని సెలవిచ్చి మమ్ములను కృతకృత్యులనుగా చేయుదు రని నమ్ముదున్నాము.

ఖండపణ—ఆహా! ఏమయినను సరియే వినిపించియే తీరుదును. కాని మీ కందఱకును భోజనమాత్రమెప్పుడు పెట్టించెదనో అదిమాత్రము మీరు ముందుగా తెలిసికొని యుండుఁడు. మీరందఱును ప్రత్యేకముగా తలపాగాలు తీసి మీమీతలలు నాపాదములపై నెప్పుడు పెట్టెదరో, ఎప్పుడు నాపాదపద్మములను మీమీకన్నుల కద్దుకొనియెదరో అప్పుడు; తెలిసినదా. ఇంక నేను చెప్పఁదలచినది వినుఁడు?

శంకుఁడు—ఏమమ్మా, అంతమాట సెలవిచ్చినారు? మేమిమాత్రపు భోజనముకోసము, ఎంతో మానవీయుల మనుపురుషులము కదా! మీరు చెయుచేత నెంతపెద్ద లయినను పుట్టుపేమో ఆఁడుపుట్టువు గదా! అట్టిమేము మీపాదములపైని పడి బ్రతిమాలుకొందుమా? తిండి లేక ప్రాణాలు పోయిన పోవుఁగాక, మీరు కోరినప్రకార మెన్నటికిని జరుగఁబోదుసుమండీ!

ఖండ—(చిఱునగవుతో) జరుగఁబోదు? ఎందులకు జరుగఁబోదో నేనును చూచెదనుగాక! నేను చెప్పినచొప్పున మీచేతను చేయించుకోఁజాలనిపక్షమున నే నాఁడుదానను కాను. మీరే కారు; నేను కోరినచో మీతండ్రులు, తాతలు, ముత్తాతలు వేయేల? మీపితృదేవతలుసయితము నాకాళ్ళమీఁదను పడియే తీఱుదురు! పట్టుదలపట్టినచో ఆఁడుది చేయించుకోలేనిపని ఒకటి మున్నదా? అట్లు చేయించుకోఁజాలనిపక్షమున అది ఆఁడుదియే కాదు. ఓహో! మానవీయులఁట! పురుషులఁట! ఆఁడుదానిపాదములమీఁదను తలలు పెట్టరంట! అదెట్లు పెట్టకుండఁగలరో చూడనా? అలాగే, మీపంతమే నెగ్గునో నాపంతమే నెగ్గునో తరువాతను చూచుకొందము గాని, ముందుగా నే ననుభవించినకథ వినుఁడు. నేను పడుచుదాననై యున్నప్పుడు మీరు నన్ను చూచి యుండలేదేమో కాని, రూపలావణ్యములకు నిధినై యుండెడిదానను. ఇంతవయస్సయినప్పటికిని, ఇప్పుడే యింతజగన్మోహనరూపముతో నున్నప్పుడు యౌవనకాలములో నెట్లుండెడిదానవో బుద్ధిమంతు లయినచో మీరే పోల్చుకోఁగలుగుదురు. నేను తరుణినయి యుండఁగా ఒకప్పుడు ఋతుస్నాతనయి, అది గ్రీష్మఋతు వగుట చేతను, గాలికోసము కిటికీతలుపులు తెఱచి పడుకటింటిలో హంసతూలికాతల్పముపయిని పరుండి నిద్రపోవుచుంటిని. అప్పుడు గాలి మెల్లఁగా కిటికీలోనుండి గదిలోనికి ప్రవేశించి నారూపలావణ్యములును, పండారిన నిండుజవ్వనమును చూచి మోహించి, చల్లఁగా విసరి నన్ను నిద్దురనుండి లేపి నాకు కామకైంకర్యము చేసి

పోయినది. అంతట నేనుగర్భవతి నయినాను. నెలలు నిండి వచ్చిన నా కొకముగపిల్లవాడు పుట్టినాడు. అప్పుడే నాతో ఏమేమో మాటలాడి యెక్కడికో వెళ్ళిపోయినాడు. ఇది నేను ప్రత్యక్షముగా అనుభవించినదగుట వలన; మీరు నమ్మిన నమ్మవచ్చును; లేదా మానవచ్చును. "ఆఁ, అదే మన్నమాట! అట్లేనుఁ డయినను జరుగునా?" అందురా, అందులకు భోజనము పెట్టనలసియున్నది. అట్లయినను చేయుఁడు. అట్లుకాక నిజమే అయియుండు నందురా, అందులకు తగిన గ్రంథప్రమాణము చూపింపుఁడు.

మూలదేవుఁడు—అటులేని, అమ్మగారూ! నా యెఱిఁగిన కొకటి ఉదాహరణముగా మనవిచేసెదను—దేనుక నొకప్పుడు వారువు కుంతితో భోగింపఁగా మహాబలశాలియగు భీమసేనుఁడు పుట్టినట్లు భారతమనెడి మహాగ్రంథములో ఉన్నది. అది పంచమవేద మగుట వలన అసత్య మనుటకు వీలుపడదుగదా! అదిగాక, ఆ వాయువే అంజన అనుకాంతితో భోగింపఁగా హనుమంతుఁడు పుట్టినాఁ డని వేదతుల్యమును, ఋషిప్రోక్తమును, ఆదికావ్యమును అగు శ్రీమద్రామాయణములో ఉన్నది. పైని చూపఁబడిన రెండుసంగతులను సత్యమయినపక్షమున వాయుసంయోగమువలన మీకును కొడుకు పుట్టనేవచ్చును. ఇది అసత్య మనుట కెట్లు వీలుపడును?

ఖండ—సరియే; కొడుకు పుట్టవచ్చు నని మీరు భారతరామాయణములు ప్రమాణము చూపించినారు. కాని, వాఁడు పుట్టఁగానే నాతో ఎట్లు మాటలాడఁగలిగినవాఁడో, ఎట్లు నడిచి పోఁగలిగినవాఁడో అది మాత్రము నిజ మనిపించకపోలేదు.

మూల—అదే నుమ్మా! అట్లనుచున్నారు? మీరు భారతాదిపర్వము విన లేదా యేమి? అం దిట్లున్నది. [illegible] పరాశరుఁడు తీర్థయాత్రా ప్రసం[illegible] పోవుచుండఁగా దారిలో ఆయనకు యమ[illegible] బలవి వచ్చినది. ఆసమయమున పడవ [illegible] మన[illegible] జాలరిబాలికను మత్స్యగంధి అను[illegible] హింసిం[illegible] మంచిమాట లాడి, యేమేమో మా[illegible] దానికి యోజనగంధి అని పేరు పెట్టి, నీకవ్యాత్వ[illegible] భంగ[illegible]ము కలుగకుండు నని వరమిచ్చి యెట్టులో దాని నొప్పించి దానితో సాహసము చేసినాఁడు పరాశర ముని. ఆయన యింకను పడవనుండి దిగినాఁడో లేనేలేదో దానికి వ్యాసుఁడు ఉదయించెను, వేదవ్యాసు లని పేరుపడిన పుత్రుఁడు పుట్టినాఁడు. పుట్టఁగానే ఆతఁడు తల్లితో "అమ్మా! నా కనుజ్ఞ యిమ్ము. తపస్సు చేసి కొనుటకు పోయెదను. ఎప్పుడయినను నా—అవసరము తటస్థించిన పక్షమున వెంటనే నన్ను తలఁచుకొనుము. అపుడే నేను నీకంటఁ బడుదును" అని చెప్పి యెఱుండెనని పోయినాఁడు. అటుతర్వాతను యోజనగంధి కన్యగానే ఉండినది. దానిని శంతనుచక్రవర్తి పెండ్లియాడినాఁడు. ఆదంపతుల కిద్దఱు కొడుకులు పుట్టినారు. పెద్దవాఁడు పెద్దలలోఁ గలిసిపోయినాఁడు. చిన్నవాఁడయిన విచిత్రవీర్యునకు సవతిఅన్నయైన భీష్ముఁడు కాశీరాజుకుమారికలను అంబిక, అంబాలిక అనువారిని స్వయంవరములో చెచ్చి పెండ్లిచేసినాఁడు. కాని, ఆతఁడును సంతతి కలుగకుండఁగనే స్వర్గమునకు వెళ్లిపోయినాఁడు. అప్పుడు యోజనగంధి లేక సత్యవతి యిట్లాలోచించినది. "నాభర్త వంశోద్ధరణకై వృద్ధాప్యములో నన్ను పెండ్లియాడి యిద్దఱు బిడ్డలను నాయందు కని చనిపోయినాఁడు! నాసవతికొడుకు గాంగేయుఁడు తనతండ్రికి నన్ను పెండ్లి చేయుటకై నాతండ్రిని సమ్మతింపఁజేయుటకై ఆజన్మము బ్రహ్మచారిగా ఉండెద నని ప్రతిజ్ఞపట్టి భీష్ముఁడన్న బిరుదును పొందినాఁడు. పెద్దకొడుకు పెండ్లి కాకమునుపే చనిపోయినాఁడు. రెండవవాఁడు సంతానము లేకుండ చనిపోయినాఁడు. ఇంక నింతటితో వంశము సరి యనుచున్నదే! ఏమి చేయుదుమ్మను!" అని చింతించి చింతించి ప్రాణాలు కనుకమ తుదకొక—ఉపాయ మాలోచించుకొని యెట్టులయినను వంశవృక్షము నిలువఁజెట్టక తీఱ దని, అప్పుడు పెద్దకొడుకు [illegible]న వ్యాసుఁడు చెల్లిపోవునప్పుడు చెప్పినమాటలు స్మరించి యతనిని తలఁచుకొన్నది. అతఁడప్పుడు బదరికాశ్రమములో తపస్సు చేసికొనుచున్నవాఁడు. అట్లు [illegible]ల్ల తలఁచుకోఁగానే వచ్చి యాపెయెదుటను ప్రత్యక్షమయినాఁడు. అంతవఱకు జరిగిన తనయావద్వృత్తాంతమును చెప్పఁదగినది చెప్పి "వాయువా! నీతమ్ముఁడు

సంతానంకురము లేకుండ, అకాలమృత్యువుకోలను పడి పోయినాడు. కావున తల్లివయిన నామాటయందు గుర్తుంచి దొట్టులయినను తిమ్మునివంశము నిలువఁబెట్టుము" అని చెప్పవలసినదిగమున చెప్పినది. దేవవ్యాస భగవానుఁడు మాతృదేవుఁడు గమక నామెచెప్పినట్లు ప్పున తిమ్మునియిన విచిత్రవీర్యుని యిద్దఱుభార్యల తోను సాంగాపము చేసి గృతరాష్ట్రుని, పాండురాజును కన్నాఁడు. ఇంకను తిమ్మునిఁ—ఉంపుడుకత్తె యయిన భోగస్త్రీ యొకతె ఉండఁగా దాని చేల వదలవలె వని కాఁబోలును! దానికిని ఒకకుమారుని కలిగించినాఁడు. అతఁడే విదురుఁడు. దీనినిబట్టి ఆలోచింపఁగా వ్యాసుఁడు పుట్టినవెంటనే తల్లితో మాట లాడినట్టును, తల్లితో చెప్పి తపస్సునకు వెళ్లిపోయినట్టలును స్పష్ట మగుచున్నది గాదా? కాఁబట్టి, మీకుమారుఁడును పుట్టఁగానే మాట లాడుటలోను, వడిచి వెళ్లిపోవుటలోను సందేహ మేలయుండును?

ఖండ—ఇంకొక చిన్నవింతమున్నట జరిగినది చెప్పెదను వినుఁడు. నాకు చిన్నప్పు డొకపక్షిఉండెడిది. దాని పేరంపలును ఉమ అందురు. అది నాయందలి స్నేహాతిశయముచేతను నాకొకవిద్య ఉపదేశించినది. తద్విద్యాప్రభావమువలన నేను దేవతలమగాని, దానవులమగాని యిష్టమయినవారిని ఆకర్షించి దగ్గఱకు చేర్చుకొనుచుండెడిదానను. ఒకప్పు డాదివ్యవలన సూర్యుని రప్పించుకొని వానితో యథేష్టముగా భోగించితిని. ఇది నిజమని ఒప్పుకొందురా? అట్లేని నేను సూర్య సమాగమమువలన కాలిపోకుండ నెట్లుబ్రతికి యుండగలిగితిని.

కండరీకుఁడు—అదేమమ్మా! అట్లడుగుచున్నారు నేను నొకప్పుడు కుంతీదేవి సూర్యుని మంత్రబలముచే తన్ను రప్పించుకొన్నది. కాదా? ఆరవివలన సంభోగ మనుభవించినది గాదా? ఆమె కాలిపోనేలేదు సరిగ కొడుకునుగూడ కన్నదిగావటమ్మా! అట్లే మీరును కాలిపోలేదు. ఇం దాశ్చర్యముగాని, అసంభవముగాఁ దోఁచేయేమున్నది? సరియా, మీరు చెప్పవలసినది?

ఖండ—ఏమి ఆలాగు తొందరపడుచున్నావు. నాయనా! చెప్పవలసిన ముఖ్యమయిన సంగతు లన్ని యును మఁచేఉన్నవి. సావధానముగా వినుచుండుఁడు. నేనింకొకసారి ఆవిద్య వలననే అగ్నిదేవు వాకర్షించుకొని ఆతనితో సాంగాపము చేసియుంటిని. గర్భవతి నయినాను. పరమ తేజస్వాలి యగు పుత్రునిఁగూడ కన్నాను కాని నేను కాలిపోలేదు. ఇ దట్లయ్యా? అగ్నిస్పర్శ అగుటయు కాలకుండుటయు ఎన్నఁడయినను సంభవించునా? దీనికిగూడ ప్రమాణము చూపఁగలిగిన పక్షమున అందులకై మీలో ఎవ్వరైనను సరియే ప్రయత్నింపుఁడు. లేదా అందఱును భోజనము పెట్టుటకు నిశ్చయప్రకారము ప్రయత్నింప వలసినదే.

ఏలాషాఢుఁడు—ఓస్సీ! ఇదియు నొక గొప్ప సంగతియా? దీనినినుతించికూడ ప్రమాణ మున్నది వినవమ్మా? ఒకప్పుడు యమధర్మరాజు భార్య ధూమోర్ణ అనునది హోమము చేయుటకు నిమిత్త మగ్నిహోత్రశాలలోనికి వెళ్లినది. పంచిరూపవంతురాలును, తరుణియు నగు నాయందు ఒంటరిగా నగుపడఁగానే అగ్నిదేవుఁడు దానిని జూచి మోహించి కామవికారములకు పాలయినాఁడు. అదియును మదనవశీకరుఁడు లయిపోయినది. ఇట్లిద్దఱు పిచ్చివాండ్రును పిచ్చిపిచ్చిచేష్టలు చేయుచుండఁగా నింక ఏమి చెప్పుదు, హోమముచేయుటకై వెళ్లినది. ఇంకను రాలేదు? అని భార్యకేదో అపాయము కలిగియుండు నని డోలాయించి యముఁడును అగ్నిశాలలోనికివెళ్లినాఁడు. ధూమోర్ణ భర్తరాకగని భయపడినది. వెంటనే అదవేఁ యి అగ్నిని జలప్రాయముగాచేసి తనకడుపులో దాఁచినది. అయినను ఆపంగతి దాఁగియుండలేదు. తనభార్య శిథిలాంగియు, శిథిలచిత్తయుఁగా నుండుట కనిపెట్టి యముఁడు ఇది యేదో అపరాధము చేసియున్నది. అని నిశ్చయించుకొన్నాఁడు. కాని ఫలానాతప్పు చేసిన దని మాత్రము పోల్చుకోఁజాలకపోయినాఁడు. అతని కపుడే దేవసభకు వెళ్లవలసివచ్చినది. మొదలే భార్యపయి నను మానము గలిగినది. అట్టిస్థితిలో దాని నొంటరిగా [illegible] వలఁదా? కావున, దానినితనకడుపులోఁ దాఁచుకొని [illegible] యినాఁడు. అతఁడట్లు సభలో ప్రవే[illegible]పఁగా [illegible]! యమధర్మరాజుగారూ! మీరు ముగ్గురును [illegible] వచ్చినారా? అని దేవతలు వేరా[illegible]మగా [illegible]వారు. అందులకు యముఁడు సిగ్గుపడి

కడుపులోనుండి భార్యను బయటికి తీసినాఁడు. ఆచల అగ్ని తనకు గత్యంతరము లేక ఘోరోగ్ర కోటినుండి తియలుదేలి పాఱిపోయి తిన్నఁగా అడవిలోనికి జేరుకొని దాఁగున్నాఁడు. యముఁడును వానిని వెంబడించినాఁడు. వనములో ప్రవేశించి యెదురు కొక మదించిన యేనుఁ గగపడఁగా, ఏమఁగా ఏమఁగా! నీకిటువైపుపరు నెత్తికొని యిపుడిప్పుడే వచ్చియున్నాఁడే, ఆ-అగ్ని కాన కనుపడినాఁడా? అని అడిగినాఁడు. కాని, అది మొదలే మదించియున్నదిగదా! యమునిప్రశ్నకు బదులు చెప్పనదికాదు. తన్నమానపరచినందుల కాయేనుఁడు పైని కోపించి దానివాలుక కోసి పాఱవైచి తపస్థానము నకు చేరుకొన్నాఁడు. అన్నుగారూ! విన్నారు గదా! ఈపురాణకథను. అగ్నిసంయోగమువలన యమునిభార్య కాలిపోకుండ నున్నప్పుడు మీరుమాత్రి మేల కాలిపోవలయును? ఇది యేదో మాయమూలకథ యందురేమో, పోనిండు. మీరు రామాయణములోని యుద్ధకాండ మందు, రావణవధానంతరకథను వినియున్నట్లు గాని, చదివియున్నట్లుగాని కనుపడదే! అటు లయినపక్షమున మీరిట్టు లేల సందేహింతురు? రావణునిచంపి రాముఁడు సీతను యుద్ధభూమిలోనికి రప్పించి నేను నీకొఱకుంచ ణుని చంపలేదు. నా పాతివ్రత్యము నిలుపఁజేట్టుకొనుటకు చంపియున్నాను. కనుక పరులయింటి నిన్నిన్నాళ్లున్న నిన్నెవ రంగీకరింతురు? నీయిచ్చకు వచ్చినవానియొద్దకు పొమ్ము. నా కింతేమాత్రమును అక్కఱలేదు, అని యేనేమో అవాచ్యము లాడఁగా ఆమె భర్తమాటలు సహింపఁజాలక వెంటనే అగ్ని ప్రజ్వలింపఁజేయించి యందులో ఉఱికినది. వెంటనే అగ్నిదేవుఁ డాదేవి నెత్తికొని వచ్చి సీత నిష్కల్మష అని చెప్పి భర్త కప్పగించిపోయినాఁడు. అటువంటి అగ్నిలో దుమికినసీత కాలిపోవనప్పుడు మీరుమాత్రి మెట్లు కాలిపోవుదురయ్యా!

ఖండ—సరిగాని, ఇంకొక్కటి చెప్పెదవా? కర్ణిపుఁడు. దేవోకప్పుడు విలాసార్థముగా వనములోనికి విహరింపఁబోయి యున్నాను. అది మంచి వసంతఋతువు. చెట్లు, తీఁగలు మొదలయినవన్నియు చిగిర్చిపుష్పించి కనుపడినవి. అది చూడఁగానే నాకును కామద్రుమము చిగిర్చినది. ఏకాకినిని. ఏమిచేయుటకును తోఁచినది గాదు. అప్పుడు నాచిత్తమును స్మరించి దానివలన ఇంద్రుని నాకర్షించికొని వానితో యథేష్టముగా ఇంద్రభోగ మనుభవించినాను. ఆహా! ఆనాఁటిసంగతి తలఁచుకొన్నచో ఇట్టి మురుసలితనములోనూడ మదన వికారము కలుగుచున్నది. చెట్టుచావనే వచ్చినది. ఇంక చిగిరించుటట్లు? అఁ ఏమని చెప్పియున్నాను? దేవేంద్రభోగ మనుభవించినాను. ఆసందర్భమున నా కాయింద్రునివంటి వాఁడే కొడు కొకఁడు పుట్టినాఁడు. ఈ విషయమున మిమ్ములను నే దడుగవలసిన అంశ మేమువఁగా, పరే, నా కవపరము తిరస్కరించినది; చేతిలో విద్యఉన్నది. కనుక నే నింద్రుని మంత్రించి పిలిచినాను గాని, అకఁడు వచ్చి నన్నుఁ జూచి మంచిమంచి అద్భుతమైన కంటులను కూడ లక్ష్యపెట్టక నాపాంగత్యము నెట్లభిలషించి నాకోరిక తీరినివాఁడో చెప్పండయ్యా! అటువంటి అటువంటి దేవతాస్త్రీలు గలవానికి నానంటివనుష్యస్త్రీ యేమంత బానుగా కనుపట్టినదండీ!

కంసుఁడు—అన్నగారూ! మీరు రామాయణము, భారతము పలుసారులు చదివియుండురుగదా! ఇటువంటి సందేహములు మీ కేల కలుగుచున్నవి? ఆకథలు గానమంచిపోయినారేమో? అటులేని నేను మీ ప్రశ్నకు రామాయణ భారతములందు ఉదాహరణముల నెత్తి చూపి మీసందేహములను తీర్చెదను. ఒకప్పుడు దేవేంద్రుఁడు గౌతమఋషిభార్య అయిన అహల్యనుకామించి పలుపాట్లుపడి, దొట్టులయిన నేమి? తుట్టుకుదకు తనపట్టుదల నెఱవేర్చుకొన్నాఁడు. ఆసంగతి దానిభర్తకు తెలిసినది. ఆయన వానిని శపించినాఁడు. దానివలన ఇంద్రుఁడు సహస్రభగవానుఁ డయిపోయినాఁడు. స్వర్గము నకుపోవుటకు సిగ్గుపడి పాపము! అచ్చటివనములలోతిరుగుచు కాలము గడపుకొనుచున్నాఁడు. వానిని చూచి చుట్టుకొలఁదిసోలకబ్రహ్మచారులైన గౌతమునిశిష్యులకు కామపీడ మిక్కుటమయిపోవుచుండెను. వారందులకు తాళఁజాలక పాపము! వానికి కష్టపెట్ట మొదలుపెట్టినారు. గోరుచుట్టువలనచే దుఃఖపడుచుండఁగా దానిమీఁదను రోకటిపోటుకూడ తగిలినచో నిఁకను చెప్పవలసిన దేమున్నది? సిగ్గుచే స్వర్గమునకు పోలేకున్నాఁడు. వనములో శిష్యకోటిచేయు కుచేష్టలకు తాళ

లేకున్నాఁడు. ఇంతేకాఁ, ఎన్నాళ్లకును దేవేంద్రుఁడు స్వర్గమునకు శాశ్వతుఁడుగా కారణము దివ్యదృష్టినిరూచి బృహస్పత్యాచార్యులవారు చెప్పఁగా, అప్పుడు ముఖ్యులయిన దేవతలువచ్చి గౌతముని పాదములమీఁదను బడి బతిమాలుకొన్నారు. వారియందలి గౌరవముచేతను దయతలఁచి యింద్రునిసమాప్రధానగవర్గ్యమునకుబదులుగా సహస్రాక్షునిగా చేసి స్వర్గమునకు పొమ్మన్నాఁడు. సరే బయినదా? తండ్రుడు—మఱొకప్పు డాయింద్రుఁడే కుంతి కోరఁగా నాపెతో సహవాసము చేసినాఁడు. అందువలన నాపెకు మహాప్రతాపశాలియును, మహాసమర్థుఁడును అగు అర్జునుఁడు పుట్టినాఁడు. ఇంద్రుఁ డప్పరసలను విడిచిపెట్టి, మనుష్యస్త్రీలయిన—అహల్యతోను కుంతితోను భోగించినప్పుడు మీతోమాత్రమే మేల భోగింపఁడు? మీరుమాత్రము వారికంటె తక్కువరూపలావణ్యాదులు గలవారు గనుకనా? ఇంతేకాక వ్యవస్థలోనే యింతేదక్కఁగా ఉన్నారే! పదుమందివముల్లో మీ రన్నట్లెంతి దక్కఁగా ఉండెడివారో కదా! మాయాపాపపుకన్నులకు మీ—ఆరూపలావణ్యాదులు చూచునదృష్టము లేకపోయినది! సరి; మీపందేము లన్నియుఁ దీఁటినవి గదా! ఇంక విశ్రమింతము—గాని ముందుసంగతి కేమి—ఆలోచన?

ఖండ—నాయనలారా! ఏల ఈలాగు తొందరపడుచున్నారు? అప్పుడే సరియా? నేను చెప్పవలసిన వింతిసంగతులు చెప్పనే లేదు. ఇవి వాని కుపోద్ఘాతప్రాయములు. సరిగాని, మీ కవరికయినను నాపేరు గాని, నా—ఊరు గాని, నాగోత్రము గాని, నామాయాలుచరిత్రము గాని, నాపుట్టుపూర్వోత్తరములుగాని తెలియునా లేదా? ముందు నాసంగతి చెప్పండి.

మూల—ఏమన్నా! అలా గడుసుచున్నారు? మాలో మీ యాపద్వమయములను ఎఱుఁగనివా కెవరున్నారమ్మా? అమ్మా, పాటలీపుత్రనగరములో నాపనుచేయుచుండెడి గౌతమగోత్రోద్భవుఁడయిన నాగశర్మ అను బ్రాహ్మణునకు భార్య అయిన నాగశ్రీ అను నాపేరగర్భవాసమునుండి పుట్టినకుమారితగారా? మీ పేరు ఖండపణ అని ఇక త్తెంతేయు నెఱుంగుదు. అసలు మాయపయితేను మీ రెఱిఁగినన్ని మాయలు—మర్మములు వెలుఁగఁగలవు. సరియా, సరిగా చెప్పియున్నానా?

ఖండ—అయ్యా! మూలదేవియ్యా! చెప్పినట్లు నీ వనుకొనునున్నాను గాని, అది నట్టిభ్రాంతి ఓహో! అన్నట్లు మీరు పురుషులఁటకదా! పురుషులకు భ్రాంతి సహజమే. కాని నీవన్నట్లు నేను కాను. నాగశ్రీ యను నాపేరునుమారితరూపమునంటిరూపము నాకున్నందున నాపేరు యథార్థమైన తప్పభిప్రాయపడి పోయినావయ్యా! వాస్తవముగా నే నాయమ్మకూఁతురను కాను. అటువంటి బ్రాహ్మణపుణ్యదంపతులకూఁతురనై పుట్టుటకు నే నంతటిపుణ్యాత్మురాలనా? నే నా—ఊరింటిగారిచాకలివానికూఁతురను. నా పేరు దక్షిణ యందురు. మాయిల్లు రాజమందిరముచందమునకే సర్వధాన్యసమృద్ధమై యుండెడిది. నే నొకనాఁడు మాయింటి కూలివాండ్రను పెట్టుకొని రాజాంతఃపురములోనివారిబట్టలు ఉతుకుపనియం దధికృతురాలనయి ఉండెడిదానను. ఒకనాఁడు నేను నాకూలివాండ్రచేతను మోయించుకొని మానినబట్టలు తీసికొంటకై నదీతీరమునకు పోయినాను. కూలివాండ్రాబట్టలన్నియు లెస్సగా ఉతికి మోయించుచునారు. ఇంతలో ఎక్కడనుండియో పెద్దసుడిగాలి వచ్చిపడినది. ఎండవేసిన బట్టలన్నియు నెగిరిపోయినవి. పాపము! కూలీలు చాలభయపడిపోయినారు. నేను వాండ్ర—అవస్థ చూచి జాలినొంది "ఓరీ! మీ కేల భయంపడియెదరు? ఇందు మీతప్పేమున్నది? గనుక దైవసంఘటనవలన నిట్టి—ఉపద్రవము సంభవించినది. మీ రిందుకుపయోగమున చింతింపవలసినపని లేదు. ఇంక మీవలన నాకు పని లేదు కావున మీయిష్టమయినచోటికి పొండు. రాజుగారివలన వచ్చిన—ఉపద్రవమును నేను సంభాళించుకొనియెదను లెండు. మీ రింక పెందేని వెళ్లిపొండు" అని వాండ్రకు ధైర్యము చెప్పి పంపించివేసి నే నొక తిర్యగ్జంతురూపమును ధరించి రాజుగారి—ఉద్యానవనములో తిరుగునుంటిని. అంతట తెల్లవాఱినది. అప్పుడు వారల నే నిట్లాలోచింపుకొన్నాను. "నే నీరూపముతో నే ఉంటి నేని తోఁటమాలీలు నిజముగా జంతువే అనుకొని చంపివేయుదురు. నిష్కారణముగా చావవలసివచ్చును" అని యాలోచించుకొని వెంటనే అతారూపమును ధరించి ఒకానొక—అశోకవృక్షమును పట్టుకొన్నాను. అవరల రాజుగారు మామూలుగా పాయంకాలము కోటకు బట్టలు రాకపోవుటచేతను మాయింటికి

మనుజులమీఁదను మనుజులను పంపించిరి. "నుడి వాలి పిచి పస్త్రము లెగిరిపోయినవి. ఆ విషయమును నేత్రేంద్రియందుఁగాని, చాఁకిలియందుఁగాని యింత మాత్రమును తప్పు లేదు మహాప్రభూ!" అని మాయింటికి వచ్చినవారందఱును ప్రేమముఖముగా రాజుగారితో జరిగినది జరిగినట్టుగా మనవిచేసిరి. రాజుగారును చాల మంచివా రనుటచేతను వారికరులు చెప్పినమాటలు నమ్మి వారినికొని "మాబట్ట లుదుకువాం డ్రందఱును దైవవశమున జరిగినప్రమాదమునకు భయపడి యెంతెంతో పాఱిపోయినవా రని మాకు తెలియవచ్చినది. పాఱిపోయినవాం డ్రందఱును మరల ఊరిలోనికి రావలసినది. మేము వాండ్ర కేదిభయమైనదండవయు విధింపము" అని రండోరా చాటింపించిరి. అనిచిని పాఱిపోయినమాని అందఱును తిరుగుమయింట్లకు చేరుకొన్నారు. నేనును లతారూపమును విడిచి యెప్పటిచాకిరి రూపముతో ఇంటికి చేరుకొన్నాను. అటుతిర్వాతను నాతండ్రి ఆబట్టలు మూటగట్టి తెచ్చుటకై యేటి—ఒడ్డునకు వెళ్లినారు. కాని, అచ్చట మూటగట్టుట కుపయోగించిన చోర్యబంధనమును నక్కలు వచ్చి తినివేసి పోయినది. అచ్చట నది కనుపడకపోవుటవలన త్రాటికై యడవిలో జాలుగుమాలలను వెదకుచు తిరుగ మొదలిడినారు. అంతట ఒకచోట నొకయెలుకతోఁ గనుపడినది. మాతండ్రి అది తీసి చీరి పెద్దపెద్ద త్రాళ్లుగా చేసి వానితో ఉన్న బట్టలు మూటగట్టుకొని చంకతో పెట్టుకు ఇంటికి చేరుకొన్నారు. ఈసంగతి నిజమునో కాదో నప్రమాణముగా చెప్పుదురుగాక. సత్యమని బుజువుచేసినపక్షమున పరిరే. లేనిపక్షమున భోజనము విషయమున ప్రయత్నించునది.

శంకుఁడు—ఆహా! మీ రన్నట్టు బుజువులు వ్రజాలనిపక్షమున అట్లే ప్రయత్నించెదను గాని, పురా[illegible] ఇట్లున్నది. అని మీకు సమ్మత మగునో కాదో వినుఁడు. సంక్షేపముగనే చెప్పెదను. ఈశ్వరుని లింగము తొలుకు తుది మొదలు కనుఁగొనుటకు పోయిన బ్రహ్మ, విష్ణువు తుదకు కనుఁగొనఁజాలక తిరిగితిరిగి వచ్చినా రన్నిపు డది యెంతపెద్దదో మీకే ఊహించుకొందురు. అదియును కాక, హనుమంతునితోఁ గలసి రామ రేము అదేప్రకారముగా పెద్దది గదా! కనుక నే[illegible] పద్దానితో అంత పెద్దది యనలంకారపట్టణము నస్తవ్యస్తము చేయఁగలిగినాఁడు. మఱియు పద్దానితో సంజీవి కొండను పట్టి పెట్టిపైని పెట్టుకొని మోసికొని వచ్చియున్నాఁడు. ఇంకను రావణునిమిత్రుఁ డగు మైరావణుఁడు రాక్షసలక్ష్మణులను మాయచేసి తీసికొని పోవ మన్నట్టు విధ్వంసముఁ డగు కెప్పుడు గాలోఁతతో ద్రిందను పాతాళలోకమువలను, మీఁదు నాకాశమువలను పెద్దకోట యొకటి కట్టినాఁడు. ఒక వానరునితోఁ గల అంత పెద్దదిగా ఉన్నప్పు డెలుకతోఁ గల బట్టలు మూటకట్టుటకుమాత్ర ముపయోగించుత్రాళ్లు పేనుట కైనను చాలకపోవునా? ఇందేమి యాశ్చర్యము న్నది. నాకే కాక మఱొకరికిమాత్రము విరాచెప్పిన వృత్తాంతమునకు సంతోషముండునా? ఉండును—ఉండదు.

ఖండ—సరియే కాని, నేను స్త్రీరూపమును విడిచిపెట్టి తిర్యగ్జంతువుగాను, లతగాను ఎట్లు మారఁగలిగినానో సప్రమాణముగా చెప్పరవా?

శంకుఁడు—నేను ప్రత్యక్షముగా చూచిన దేదియు నుచాహరించను చాలను, ఉచాహరించినను మీకు నమ్మకయుఁ గలుగదు. కావ పురాణములలో ఉన్న సంగతియే చెప్పి మీచేత నొప్పించెదను. గాంధారీపురుఁ డొకపాలి మనుష్యభావమును విడిచిపెట్టి, కురూపమునివ—ఒకానొక చెట్టుగా మాఱిపోయినాఁడు. మొదట నకేఁడు నహుషుఁడను పేరుగల రాజై యుండెడివాఁడు. ఆదినములలో నకేఁడు యుద్ధములో దేవేంద్రుని జయించినాఁడు. పరాభవము కలిగినందున నింద్రునకు కోపము వచ్చినది. ఆసంగతి తెలిసికొని బృహస్పతి రాజునకు శాప మిచ్చినాఁడు. అందువలన నహుషుఁ డజగరము (కొండచిలువ)గా మాఱిపోయి వనములోనికి చేరుకొన్నాఁడు. మఱికొన్నాళ్ళకు దైవయోగమువలన పంచపాండవులును అదేవనములో ప్రవేశించియున్నారు. వారిలో భీముఁడు విహరించుచు పాముండెడిచోట నుండి బయలుదేఱినాఁడు. ఇఁక నేమున్నది? దగ్గఱకు రాఁగానే పాము మ్రింగివైచినది. ఈసంగతి ధర్మరాజునకు తెలిసి పరుగెత్తికొని పామును సమీపించినాఁడు.

మలని నేను ప్రశ్న లడిగినది. ధర్మరాజు సరిగా బదులు చెప్పినాడు. అప్పుడు పాపము క్షీణించి బయటికి ప్రకాశించినది. తాను పర్వశరీరమును విడిచి మరల నహుషుడుగా మారిపోయినాడు. ఈసంగతి భారతాదిగ్రంథములలో నున్నదిగదా! ఇది నిజమయినప్పుడు మీరు లతగాను, తిర్యగ్జంతువుగాను మారుటయు నిజమే కావచ్చునుగదా!

ఖండ—ఓ ఘోరాతిఘోరపరచక్రవర్తులారా! ఇంకను మీరందఱును నేను చెప్పబోవు నొకవింతసంగతి సత్యమే అని అంగీకరించినపక్షమున నేను మీ—అందఱకును బిందుపోజనము చేయించుటకు సిద్ధముగా ఉన్నానని నమ్మవలసినది. మఱియు బిందుపోజనము గానే చెప్పి యుండుచున్నాను ఒకవేళ నేను మిమ్ములను నాబుద్ధిబలముచేత ఓడింపఁగలిగినపక్షమున, మీరందఱును పంపారములో గవ్వ కిడ్డఱు కొప్పున విక్రయింపఁబడినెదరు. అనఁగా ఎందఱకును పనికిరాని వారయిపోవుదురు. ఏమనఁగా, అందుకాని పోడిపోయినవారెందుల కుపయోగింతురు?

నలుగురును—అమ్మా, శ్రీమతిగారూ! ఎందుల కంతమాట నోటను రానిచ్చెదరు. స్త్రీలు ముఖచపలలనియు, జఘనచపలలనియు ప్రసిద్ధిని పొందియున్నారు. ఇప్పుడు మీ రన్నయీమాట వినఁగానే మీరు ముఖచపలలని మే మనుకొనుచున్నాము. సుందరీశిరోమణీ! మీ కీతొందర కూడదు. మయశంబరమారీచాదులను పంపి పుట్టినమన్ములను మహామాయాధురంధరుఁడయిన విష్ణుమూర్తివంటివాఁడు జయింతము జయింపఁజాలఁడని ఖండితముగా చెప్పఁగలము. అట్టిస్థితిలో మీవంటి—ఆఁడుది, అందును వృద్ధావస్థలో నున్నది జయింపఁగల దన్న నెవ్వరయినను నమ్మదగరే కాక నమ్మెదరా? అసంభవము; అసంభవము; మన్ముటికిని అసంభవము. మీకేమి, బుద్ధివైభవముచే తనను మన్ము నోడించుటేమి? అమ్మగారట! ఇటువంటి పెద్దమాట లాడువారిని మాచియే పెద్దలు గ్రుడ్డుపచ్చిపిల్లను పెక్కిరించినట్టు! అని మా మెతను వాడమొదలిడినారు.

ఖండ—ఓహో! అలా నున్నదియా? మీ పెంకితనము నుంచిది. అటులేని నే నిపుడే కుదిర్చెదను. ఇంకను నేను చేయుపేరుకో చూడండి. ఒక్కమాటతో మీ నలుగురిని నేను పరాజితులను చేసివైచెదను. అంటితో మీ పురుషత్వము, నాస్త్రీత్వము లోకమున తెలియవచ్చెడిని. ఆఁ, వెనుకను గాలికి బట్టలన్నియు నెగిరిపోయిన వన్నానే, అప్పుడే నా తాలూకు నాకర్లు నలుగురుపాడ పెక్కడికో పాఱిపోయినారు. అంటిట నేనాబట్టలను నాకరులను వెదకుటకై రాజుగారి ఆజ్ఞనుబట్టి తిరుగుచున్నాను. తిరిగితిరిగి వేఁడిచ్చుట మీయొద్దకు చేరుకొంటిని. మీరు నలుగురునే నాపాఱిపోయిన నాకరులని లెస్సగా పోల్చుకొన్నాను. మఱియు, ఆభరణములను నయితేను మీరే పట్టుకొనివచ్చియున్నారు. ఇపుడొకవేళ మీరు నేనన్న యీమాట నంగీకరింపని పక్షమున, అందఱకును భోజనము పెట్టండి. అంగీకరించితి రేని బట్టలకొంగులను, నాకు దాసులను కండి. ఏమి? మాటలాడరేమి?

ఇట్లామె అన్నమాటలు విని నలుగురు మోసపోయిన క్రమము చాలసిగ్గుపడిపోయినారు. ఏమని బదులుచెప్పలేకుండ అసమర్థులయిపోయి "అమ్మగారూ! నిజము చెప్పుచున్నాము వినుఁడు. ఈప్రపంచములో మావంటి మోసగాండ్రు లేరని గర్వించుచున్న మమ్ములను జయించినారు. కాఁబట్టి మీకంటెను అధికబుద్ధిమతు లుండఁబోరని మే మంగీకరించుచున్నాము. ఇఁకనయినను దయతలఁచి మీరట్టులయినను సరియే, అందఱకును భోజనము పెట్టించి పుణ్యము కట్టుకొందురుగాక. ఏమందురేని, ఏమఱోజలనుండి పంతిలధారాపాతముగా వర్షము కురియుచుండుటచేత భోజనము దొరకక మే మందఱమును క్షుద్బాధాపీడితులమయి యున్నాము. మాఅంతఃప్రాణములును కంఠగతములయి యున్నవి. ఇంకను మీరాలస్యము చేసినపక్షమున గడియలో నెగిరిపోక మానవు. ప్రాణదానముకంటెను మేలుపుణ్యకార్యముండునా?" అని దీనవదనులయి వేఁడుకొనియాడినారు. ఖండవా తన్నీ ప్రకారము పొగడుటచేతను, నలుగురుసూర్యులును చేతులు జోడించుకొని ఆమె చెప్పినట్టులు చేసి ప్రార్థించుటచేతను ప్రసన్నచిత్తురాలయి తిరోధానమేళ్ళశాసనమై పుబయులు దేలినది. అక్కడకుపోయి నలువయిపులను చూచునప్పటికి నోళ్ళశేషము లగపడినవి. అందుండి కిత్కాలమే జని

పోయిన బాలకేవము నొకదానిని బయటికితీసి ప్రావదికి తీసికొనిపోయి స్నానము చేయించి తనమాటలోనున్న స్త్రీలు లేవమునకుకట్టి తిన్నగా జ్ఞనీపట్టనములోనికి తీసికొనిపోయినది. ఆయాగారిలో ఒకవర్తకుడు మిసలధన ముగలవాడు. నానాప్రకారములయిన తనవ్యాపారపం బంధమయినపనులలో నిమగ్నచిత్తుడై యున్నాడు. ఖండపరా వానిలోగిటియొద్ద కాళేవమును తీసికొనపోయి నిలబెట్టి తనచేతులతో పడిపోకుండ గట్టిగా పట్టుకొని దీనస్వరములో "అయ్యా! సెట్టిగారూ! నే నొకబ్రా హ్మణస్త్రీని; నిరుపేదరాలను; అనాథను. నా కెవ్వరును దిక్కులేరు. తమరు నాయందు దయ తలంచి యేమయినను ఇప్పించెదరేని నే నీబాలుని పోషించుకొంద మన్న—ఆశచేతను, ఇట్టిసమయమున తమలోగిటికి వచ్చి యున్నాను. బాబూ! దయచేయండి. దిక్కుమాలిన పక్షిని. కాలము వర్షాకాలము. బయటికి తిరిగి ముష్టి యెత్తుకొనుటకైనను వీలు చాలకుండ నున్నది" అని యేమేమో అనుట ప్రారంభించినది. సెట్టిగారి కిట్టిదీని దీనాలాపములు వినుట కవకాశ మెక్కడ నున్నది? తన పనులలో తాను పడి కొట్టుకొనుచున్నాడు. ఎంతపొ మ్మన్నను పోయినదిగాదు. రేపు రమ్మన్నాడు. అయి నప్పటికిని కదలినదిగాదు. నయమున చెప్పినాడు; భయపెట్టినాడు. ఏమిచేసినను పోనందున సెట్టికి కో పము వచ్చినది. వెంటనే నవుకరు నొకనిని పిలిచి "దీనిని బయటికి గెంటివేసి రమ్ము." అని ఆజ్ఞాపించినాడు. వాడును తనయజమానుని సెలవుప్రకారముగానే దానిని బయటికి గెంటుట ప్రారంభించగానే దానిపట్టువదలి శవము క్రిందను పడిపోయినది. ఇక నేమున్నది? ఖండ నామ్మ నోరు బారు చేసి కోపన మారంభించినది." "నాప్రాణములకంటెను ప్రియమయిన నాయేకమాత్రపు త్రకుని ఈసెట్టి ధనమదాంధుడై కన్నులు గానక నాక చేతను చంపించివేసినాడు దైవమా! నా కింక నేది—? నే నెక్కడికి పోదును? ఎవరు నాదుఃఖ మా లించువారు. ఓపంచధూతములారా! ఈసెట్టి నాదిమ యమున చేసినయీచెట్టపనికి మీరే సాక్షులు. ఇంక నా—ఆశ లన్నియు నడుగంటిపోయినవా? నామహోర త్నము మంటిలో కలిసిపోయినదా! నామనోరథములు వాడిపోయినవా! దైవమా! నే నేజన్మములో ఏమి పాపముచేసినానతండ్రీ! ధర్మపనిపోయినందులకేయేమ్మ చుండగా, ఈదుఃఖముకూడ తెచ్చిపెట్టినావా? ఏమోకష్ట కాలమువచ్చినదే, ధనవంతుడే, ధర్మాత్ముడే, యేమైనను ముష్టి వేయకపోవునా? అనునమ్మకచేతను వచ్చినందులకు నా కిదియా ఫలము కలిగించినాడీసెట్టి?" అని యేమేమో నోటికి వచ్చినట్లెల్ల ప్రేలుచు, ఏడ్చును, నెత్తి, నోరు మెత్తుకొనును, గుండెలు బాదుకొనును నానా విధములుగా అల్లరి చేయుమొదలిడినది. ఆయాసంగతు లన్నియు వివరగానే కోమటియ్యకు భయము పుట్టినది. పాపము! అతడు దిక్కులాలోచించుకొన్నాడు. "ఏమో చాలప్రమాదము జరిగినది. ఇది సామాన్యముగా పోవు నది గారు. హత్య జరిగినది పాపము! నిజముగానే ముష్టికి వచ్చినదీనికొడుకు చచ్చిపోయినాడు. ఇది యీసంగతి పోయి రాజుగారితోడగాని మనవి చేసి కొన్నపక్షమున నన్నెంతయేని దండింపకమానరు. మొదలే రాజుగారికి నేను ధనవంతుడనని కోపముగా ఉన్నది. ఇట్టిసందు దొరకినపిమ్మట నెట్లు శిక్షింపవల యునో, అట్లు శిక్షింపకమానరు. ఏమిదారి ధనవంతుడ నా? ఏమయినను ఇచ్చి మొదటనే దీని నేల పొమ్మనక పోతిని? మించిన దేమో మించనే మించినది. ఇంక నెంత చింతించినను లాభము లేదు" అని యాలోచించుకొని సెట్టి తనపరివారసహితముగా దానిని దగ్గఱకు పిలిచి మంచిమాటలాడి, పానభూతి చూపుచు "అక్కగారూ! కాగలకార్యము నెవ్వరును తప్పింపజాలరుగదా! ధన వంతుడు మీబిడ్డని కింతే ఆయువు లిఖించియున్నాడు. ఏజన్మాంతరకర్మ కేమనుచేతనో మావాకిట మృతి పంథవించినది. మీరుగాని మేముగాని యిప్పుడేమి చేసి నను మీబిడ్డను మీకు బ్రదికి లభింపడుగదా? కావున నెంతయేడిచిన నేమిలాభమున్నది; మీ కేమయినను ధనము కావలసినచో కావలసినంత యిచ్చెదను పుచ్చు కొని మాఱుమాటాడకుండ వెంటనే వెళ్లిపోయినచో చాలసంతోషించెదను. నేను సంపన్నగృహస్థుడను. నన్ను వ్యర్థముగా రచ్చ కీడ్చినందువలన మీ కేమిలాభ మున్న ది? బ్రదికియున్నంతసేపును ముష్టి—నష్టి అక్క—అ కేకుండ సుఖజీవనమునకు పరిపడునట్లు మిచ్చెదను. గ్రుడ్డిలో మెల్ల అనుకొని సంతోషించండమ్మా! మీ పాదాలకు నమస్కారము చేసెదను. మాయిల్లు నిలువ

పెట్టుం డమ్మా! మీ సోదరునిగా భావించండమ్మా!!" అని యేమేమో దీనాలాపము లాడును దానిని పాద ములు పట్టుకొని బ్రతిమాలుట కుపక్రమించినాడు. అలాఁ డన్నమాట లన్నియు విని మరల పీడ్చును, కుట్ట తుద కెట్టులో ధనము పుచ్చుకొని వెళ్లిపోవుట కంగీ కరించినది. వెంటనే సెట్టి దీనికి కోరినంతధన మిచ్చి మరియును తనప్రేమనున్న రత్నఖచితమయిన—ఉంగ రముకూడ దానికి బహుమానమిచ్చి యీవార్త యెక్క డను చెప్పకుండ దానిచేతను ప్రమాణము చేయించు కొన్నాఁడు. ఆమోసకత్తియు తనయెస్తు పాగినందులకు లోలోపల సంతోషించుచు సెట్టియిచ్చినధనము, దాని విలువయయిన—ఉంగరము పట్టుకొని మోసగాఁడ్రు బస చేసియున్న—ఈ బ్యాసవనములోనికి వచ్చి వారికి తాను తెచ్చిన యావస్తువిత్తమును చూపించి "మా చితిరిగదా! నా సేర్పు, ఈధనముతో మన మెన్నిదినము లయినను భుజింపఁగలముగదా! మోసగాఁడ్ర మని గర్వ పడుచున్న పురుషులారా! ఇపుడయినను ఆఁడుదా దగ్గఱ పురుషులెందులకును పనికిరా రని యంగీకరించ రా? మాటలు వేలు, వేఁతలు వేలునని యిప్పటికయినను అనుభవమునకు వచ్చినదా?" అని చెప్పి ధన మిచ్చి వారిని బాజారునకు పంపించి వలయుసామగ్రి తెప్పించి యందఱకును యథేష్టముగా విందుభోజనము చేయించి సదాసుందరి. అనూర్తులందఱును కొన్నిదినములనుండి యన్నములేక నులనుల మాఁడుచుండుటచేతను తృప్తిగా భుజించి "జే! అన్నపూర్ణాదేవీ!" అని దానిని స్తుతిచేసి యెవరిదారిని వారు పోయినారు. కథలు కంచికి వెళ్లి నవి, మనము మనయింటనే ఉంటిమి.

పరిశిష్టము—శ్రీభారతీపాఠకులగు వస్మదాంధ్రసోదరులారా! వారుఁ బరకాలమునుండి హిందీగ్రంథములను, జైనమతగ్రంథములను జదువుటయం దాసక్తి మెంచు. ఒకప్పుడు జైనపుస్తకసూచీపత్రములో "ధూర్తాఖ్యానము—ఓ శ్వేతాంబరభిక్షుపురచించిన సంస్కృతిపుస్తకమునకనువాదము. ఇందులో హైందవపురాణములనుట్టు బట్టబయలు చేయఁబడినది. దరువునపు దుపన్యాసము(నవల)కంటెను మించిన గుటికలది యుండును" అనియున్న జైనహిందీ పుస్తకమును తెప్పించి చదివి సంతోషించి నా—ఆంధ్రసోదరులయిన మీరును చదివిసంతోషింతురుగాకయని యీప్రకారముగాఁ వ్రాసి భారతిచేతను మీసన్నిధికిఁ బంపుకొన్నాను. ఇటుపయిని "శర్మగారి నుద్దేశించి పత్రము" పంపుకొందును.

గాజుల సెట్టి

మునిమాణిక్యం నరసింహారావు గారు, (సాహితీసమితి)

ఆమె

దింపుకోనుము మలారము లిన్నిగాను
పచ్చగాజులు నా కేమి నచ్చలేదు
తెనెగాజుల నేమైన తెచ్చినావ?
మోజు పుట్టెను వంకుల గాజులపయి.

ఆయన [తనలో]

మోజు పడ్డది వంకుల గాజులపయి!
ఒత్తకుండగ తొడుగుమీ గుత్తముగను
గట్టిగా పట్టుకొనకోయి కాంతకరము
అధికసుకుమార మోయి ఈ యతివపాణి!

పెట్టుకొన్నది చామక్కు—పొట్టు నోసట
కట్టుకొన్నది రంగులకంచిచీర
పెట్టుకొన్నది మొగలిపూల్ చుట్టలోన
కూరుచుండె తివాసిపై కులుకుతోడ!

ముద్దు లొలుకు—ను సుమ్మయీ ముదితవాక్కు—
అతివతో నేదియైన మాటాడు మోయి
సెట్టి, తరుణము నేల పోగొట్టె దోయి!
పలుకుపల్కు—న తేనియ లొలుకు నోయి

సెట్టి, నీ వెంత యో చేసి పుట్టినావు!
ఎంత యత్నించినను నాకు నెపుడు చిక్క—
నట్టి మృదుపాణి నీ విట్టె పట్టినావు!
ఓహో! ఎంతటి ధన్యుడ నోయి నీవు!